ప్రజాశక్తి

సోమవారం 15 జనవరి 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

ఊరూవాడ సంక్రాంతి శోభ

- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సంబరాలు ప్రారంభం
- తరలివచ్చిన బంధువర్గంతో గ్రామీణ వాసుల ఉత్సాహం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సంక్రాంతి వేడుకలు ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పల్లెల్లో పండగ శోభ ప్రస్ఫుటంగా కన్పించింది. వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, ఇతరదేశాల నుంచికూడా ప్రజలు సొంత ఊళ్లకు వచ్చారు. ప్రధానంగా ఆయా పట్టణాల్లో సాఫ్టవేర్ రంగంలో స్థిరపడిన వారు సొంత ఊళ్లకు చేరుకున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్. విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి



గుంటూరులో వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు

కూడా జిల్లాకు వేలాది మంది తరలి వచ్చారు. సొంత వాహనాలు, రైళ్లు, బస్సుల ద్వారా ఎక్కువమంది హైదరాబాద్ నుంచి ఎక్కువ మంది సాఫ్టవేర్ ఇంజినీర్లు, ఇతర ఉద్యోగులు కుటుంబాలతో గుంటూరుకు చేరుకున్నారు. ఇతర రాష్ట్రాలు,దేశాలనుంచి కూడా ఉమ్మడి జిల్లాకు చెందిన వారు సంక్రాంతికి సొంతూళ్లకు వచ్చారు. కుటుంబంలోని రక్తసంబంధీకులు, బంధువులు యావత్తు ఏడాదికి ఒకసారి ఒకచోట కలిసి పండగ జరుపుకోవడం సంప్రదాయంగా వస్తోంది.

2లో

భోగి మంటల్లో ఎస్మా ప్రతులు, షోకాజులు

4,5 లో

ఉపాధ్యాయుల నిరసన మంటలు

2,6 లో

భోగి వేడుకల్లో అంబటి సందడి

మంత్రి రాంబాబు మరోసారి స్టెప్పులు

మెయిన్‌లో

ఊరూవాడ సంక్రాంతి శోభ

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబసభ్యులు తమ బంధువల రాకకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బంధువులతో పాటు పలు ప్రాంతాల్లో గ్రామస్తులతో, స్థానికులతో కలిసి సంబంరాలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా గుంటూరు, తాడికొండ, తెనాలి, వేమూరు, పొన్నూరు, మాచర్ల, పెదకూరపాడు,సత్తెనపల్లి తదితర నియోజకవర్గాలకు చెందిన ఎన్ఆర్ఐలు, సాఫ్టవేర్ ఇంజినీర్లు ఎక్కువ మంది జిల్లాకు తరలిరావడం కన్పించింది.

ఆదివారం భోగిపండగ సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి రెండుజిల్లాల పరిధిలో అన్ని ప్రాంతాల్లో భోగి వేడుకలు నిర్వహించారు. తొలుత భోగి మంటలు వేశారు. ఇళ్లలోని పాత సామాన్లను మంటలలో వేసి నిప్పులపై వేడినీళు కాచి తలస్నానం చేయడం సంప్రదాయంగా వస్తోంది. భోగిమంటల్లో చిన్నా పెద్దా ఉత్సాహంగా పాల్గొన్నారు. భోగి వేడుకల సందర్భంగా అధికార ప్రతిపక్ష పార్టీలు కూడా తమదైన శైలిలో స్పందించారు. అధికార పార్టీ నాయకులు ప్రభుత్వం తరుపున నిర్వహించే సంక్రాంతి సంబరాల్లో పాల్గొని భోగివేడుకల్లో పాలు పంచుకోగా ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా జీవో ప్రతులు, ఎఫ్ఐఆర్కాపీలను మంటలువేసి తమనిరసన తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజధాని ప్రాంతంలోని మందడంలో జరిగిన భోగి వేడుకల్లో పాల్గొన్నారు. గుంటూరులో మంత్రి విడదల రజిని, సత్తెనపల్లిలో మంత్రి అంబటి రాంబాబు సంక్రాంతి సంబంరాల్లో పాల్గొన్నారు. సోమవారం మకర సంక్రాంతి వేడుకలు, మంగళవారం కనుమ పండగ నిర్వహించేందుకు అన్ని ప్రాంతాల్లో ఏర్పాట్లు జరుగుతు న్నాయి. సంక్రాంతిని పురస్కరించుకుని ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మరిచిపోతున్న సంప్రదాయాలను, సంస్కృతిని తెలియజెపేందుకు పెద్ద వారుపిల్లలకు నాటి తరం వేడుకలను గుర్తుచేస్తూ వీటిని తిరిగి నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే రేపల్లే ప్రాంతంలో కోడిపందాల నిర్వహిస్తుం డటంతో చూసేందుకు గుంటూరు, పల్నాడు ప్రాంతాల వాసులు కూడా తరలివెళ్లను న్నారు. అయితే పల్లె ప్రాంతంలో గతంలో కన్నా పిండివంట ఘుమఘుమలు తగ్గాయి. కొన్ని ఏళ్లక్రితం నెలరోజులపాటు ఉండేలా నేతితో పిండి వంటలు చేసే వారు. ఇప్పుడు పెద్దవారు ఆరోగ్య సమస్యలతో వీటి వైపు దృష్టి సారించకపోవడంతో యుక్త వయస్సు వారు బిజి షెడ్యూలులో దుకాణాల్లో కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో సంక్రాంతికి మిఠాయి దుకాణాల్లో ప్రత్యేక తెలుగు సంప్రదాయ పిండివంటలను తయారు చేసి విక్రయిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి .జిల్లాకు వచ్చిన వారు దుకాణాల్లో కొనుగోలుకు మొగ్గుచూపుతున్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-తాడేపల్లి



తాడేపల్లి గౌడ సంఘం, రామ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ పలగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గులపోటీలు, డ్యాన్స్ పోటీలు తాడేపల్లిలోని గౌడ కమ్యూనిటీ హాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ పోటీల్లో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తాడేపల్లి మండల గౌడ సేవా సమితి నాయకులు మాట్లాడుతూ ఆచార, వ్యవహారాల సమ్మేళనాల్లో భాగమైన పండుగలే మనుషులకూ, సమాజానికి మధ్య అనుబంధాల వారధులన్నారు. డబ్బే ప్రధానం కాకుండా వ్యవసాయం, రైతు, ప్రకృతి సమన్వయం చేసుకునే పలు వృత్తుల అనుసంధానం కూడా వీటిలో భాగమేనన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా అందరూ కలిసి చేసుకునేది సంక్రాంతి పండుగన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం ముఖ్య సలహాదారు జోగి నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ వాకా రామ్ గోపాల్, గౌడ సంఘం నాయకులు కంచర్ల కాశయ్య, లచ్చి తులసీదాస్, పలగాని శ్రీకాంత్, సువర్ణకంటి రాజ శేఖర్, రేఖా బాలాజీ పాల్గొన్నారు.





ఉపాధ్యాయుల నిరసన మంటలు

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వ నియంతృత్వ, నిర్లక్ష్య ధోరణిని వ్యతిరేకిస్తూ భోగి పండుగను ఆదివారం జిల్లాలో గుంటూరు, తెనాలి, మంగళగిరి, చేబ్రోలు తదితర ప్రాంతాల్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. భోగి మంటలు వేసి, జిఒ 117, ఉపాధ్యాయులకు పోలీసు నోటీసులు, జిపిఎస్ వ్యతిరేకిస్తూ వాటి ప్రతులను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గుంటూరు బ్రాడీపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల అత్యంత నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుం దన్నారు. నాలుగున్నరేళ్లలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, దాచుకున్న డబ్బులు కూడా ఇవ్వ కుండా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. నూతన పిఆర్సి మార్గదర్శకాలు విడుదల చేయాలని, అలాగే ఎపిజి ఎల్ఐ బకాయిలు విడుదల చేయాలని, దాదాపు రెండేళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవులు, డిఎ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా



ఉపాధ్యాయులు భోగి మంటల వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ, ప్రతుల్ని మంటల్లో కాల్చి నిరసన తెలిపారు. యుటిఎఫ్ నాయకులు యం.హనుమంతరావు, యం.గోవిందయ్య, కోటిరెడ్డి, బాజీబాబా, గురుబ్రహ్మం, భాస్కర్, ప్రసాద్, ధనరాజారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిమ్మగడ్డ రామ్మోహన్రావు విగ్రహం వద్ద జీవో 117 ప్రతులను ఉపాధ్యాయులు

భోగి మంటల్లో పలు ఉత్తర్వుల ప్రతుల దహనం

భోగిమంటల్లో దహనం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎఎన్ కుసుమకుమారి, యుటిఎఫ్ జిల్లా నాయకులు యు.రాజశేఖర్, ఎ.శ్రీనివాసరావు, టి.ఆంజనేయులు, బి.రాధాకృష్ణ, ఇందుమతి, జి.అచ్యుతరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే ముఖ్యమంత్రికి రిటర్న్ గిఫ్ట్ తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని యుటిఎఫ్ ఆడిట్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ టి.మల్లేశ్వరరావు అన్నారు. స్థానిక రథం సెంటర్లో పలు జీవో ప్రతులను దహనం చేశారు. టి.రాము, ఆర్వి ప్రసాద్, శ్రీనివాస నాయక్, ఎ.గోవర్ధన్, సుధాకర్, మధు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -చేబ్రోలు

మండల కేంద్రమైన చేబ్రోలులో జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు మాట్లాడారు. అంగన్వాడీ వర్కర్లతో కలిసి ప్రతులను భోగి మంటల్లో దహనం చేశారు. మండల ప్రధాన కార్యదర్శి డి.నాగేశ్వరరావు, సిఐటియు మండలం ప్రధాన కార్యదర్శి పి.హనుమంతరావు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

సంబరాలు ప్రారంభించిన మంత్రి విడదల రజిని - సంబరాల్లో నృత్యాలతో అలరించిన మేయర్, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు ఆదివారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఉదయాన్నే భోగి మంటలు వెలిగించడంతో సంబరాలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు. సంబరాల సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన భోగి మంటలు, పండుగ వాతావరణంను తలపించేలా రంగ వల్లులు, చెరుకు గడల అలంకరణ, అతిధులకు సన్నాయి మేళాలతో స్వాగతం, గంగిరెద్దుల, డప్పు కళాకారుల విన్యాసాలు, కోడి పుంజుల ఆటలు, చిన్నారులకు భోగి పండ్లతో వేడుకలు నిర్వహించారు. మంత్రి విడదల రజిని మాట్లాడుతూ పండగల సందడి అంటే పల్లెటూర్లేనని, గుంటూరు నగరపాలక సంస్థ సంక్రాంతి సంబరాలతో నగరవాసులకు కూడా పండగ వాతావరణం తెచ్చిందన్నారు. కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జిఎంసి గత ఏడాది కూడా సంక్రాంతి సంబరాలను అద్భుతంగా నిర్వహించారన్నారు. ఎంపి అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు తన పంట చేతికి వచ్చిన సందర్భంగా ఆనందంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి అన్నారు. ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే తెలుగు ప్రజల పండుగ అని, సంక్రాంతికి గ్రామీణ ప్రాంతాలలో జరిగే పండుగ శోభను నగర పాలక సంస్థ గుంటూరు నగర ప్రజలకు చేరువ చేసిందన్నారు. మేయర్ మాట్లాడుతూ గత ఏడాది సంక్రాంతి సంబరాలను అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకున్నామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యేలు మద్దాలి గిరిధర్, ముస్తఫా మాట్లాటడారు. అనంతరం జరిగిన సంబరాల్లో మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు, ఎమ్మెల్యే నత్యాలు చేస్తూ, హరిదాసు వేషదారణతో ప్రజలను అలరించారు.



ఘనంగా భోగి వేడుకలు

ప్రజాశక్తి - యడ్లపాడు: పుడమి బిల్డర్స్ గ్రూప్స్ అధినేత ముత్తవరపు సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోగమంటల ఉత్సవంలో తెలంగాణ శెరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధి హాజరయ్యారు. శ్యామలాదేవి, ముత్తవరపు సురేష్‌బాబు, అరుణకుమారి, డాక్టర్ భార్గవిచౌదరి, పధ్వీ దంపతులతో పాటు ముత్తవరపు రామారావు, పద్మారావు, జరుగుల శంకరావు, నంబూరి శ్రీనివాసరావు, విజయ్ పాల్గొన్నారు.

కాజాలో ఉత్సాహంగా ఆటల పోటీలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మండలంలోని కాజాలో డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ఆర్దల సూర్యనారాయణ క్రీడా ప్రాంగణం నందు అప్పికట్ల శ్రీనివాసరావు, సింహాద్రి బసవ పున్నయ్య స్మారక సంక్రాంతి ఆటల ఉత్సాహపూరిత వాతావరణంలో



కొనసాగుతున్నాయి. ఆదివారం చెస్ వాలీబాల్ షటిల్ పోటీలను నిర్వహించారు. డివైఎఫ్ఐ నాయకులు బొమ్ము త్రికేష్, దొడ్డక వి ఎస్ నరేష్, సింహాద్రి భూపాల్, గాదె సంజయ్, మాణిక్యాల రాజేష్, ఆర్దల సాయి ప్రసాద్, ఐద్వా నాయకులు నిర్మల, గాదె సుధారాణి, ఎస్ శిరీష, జయశ్రీ, అప్పికట్ల ప్రకాష రావు, సింహాద్రి ఆదిశేఖర్, సాంబశివరావు పాల్గొన్నారు.



అంగన్‌వాడీలపై బెదిరింపులు మానుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణారెడ్డి అంగనవాడీల సమ్మెపై చేసిన వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నామని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.లక్ష్మీనారాయణ, వై.నేతాజి అన్నారు. ఆదివారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 34 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా బెదిరింపులకు పాల్పడటం అన్యాయమన్నారు. పది రోజుల్లోపు అంగన్‌వాడీలు నోటీసులకు వివరణ ఇవ్వాలని, లేదంటే ఉద్యోగం నుండి తొలగిస్తామని చెప్పటం సరికాదన్నారు. అంగన్‌వాడీలకు అన్ని ఇచ్చామని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ముఖ్యమైన డిమాండ్ వేతనాల పెంపు విషయంపై మాట్లాడకపోవడం బాధాకరమని అన్నారు. డబ్బులు కొరత లేదని చెప్తున్నా గ్రూప్ ఆఫ్ మినిస్టర్లు ఎందుకు అంగన్వాడీలకు వేతనాలు పెంచట్లేదో చెప్పాలని అన్నారు. ప్రభుత్వ పాలసీ ప్రకారం ఐదేళ్లకోసారి వేతనాలు పెంచుతామని చెబుతున్న ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు రెండుసార్లు పెంచారని గుర్తు చేశారు. వీఆర్ఏలకు ఒక్కసారి కూడా పెంచలేదన్నారు. దీన్ని బట్టి ప్రభుత్వం చెబుతున్న మాటల్లో వాస్తవం లేదని తేలిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోకుండా సమస్య పరిష్కారానికి తక్షణమే చొరవ చూపాలని కోరారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈనెల 19వ తేదీన అన్ని సిడిపిఓ కార్యాలయాల వద్ద మెమోలకు సమాధానం ఇచ్చే కార్యక్రమంలోనూ, కోటి సంతకాల సేకరణకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ప్రత్యక్ష కార్యాచరణలో ఉంటుందని తెలిపారు. సమావేశంలో సిఐటియు నాయకులు బి.ముత్యాలరావు, కె.శ్రీనివాసరావు, బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

మనస్థాపంతో భర్త ఆత్మహత్య

ప్రజాశక్తి-నకరికల్లు : భార్య కాపురానికి రావడంలేదని మనస్థాపానికి గురై ఒక వ్యక్తి ఫ్యానుకు ఉరేసుకుని చనిపోయిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుంకులకుంటలోని ఎస్సీ కాలనీకి చెందిన ఎం.అనిల్ బాబు (28)కు జానపాడుకి చెందిన మహిళతో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు మగ పిల్లలు. భార్య వివాహేతర సంబంధం కలిగి ఉందనే విషయంపై ఇరువురి మధ్య తరచు గొడవలు జరిగేవి. భార్య, పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్ళిపోయింది. పిల్లలను చూడనీయకపోవడం, కోర్టు ద్వారా లాయర్ నోటీసు పంపించడంతో మనస్థాపానికి గురైన భర్త ఫ్యానుకు ఉరేసుకుని చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతుని తల్లి ఏసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

పురుగుమందు తాగి యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-తాడికొండ

కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుమందు తాగి యువకడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని గరికపాడులో ఆదివారం చోటు చేసుకుంది. సిఐ సిహెచ్ ప్రభాకర్ వివరాల ప్రకారం గరికపాడు గ్రామానికి చెందిన గరికపాటి మోజెస్ (26)కి నరసరావుపేటకు చెందిన సుష్మాకు ఏడాది క్రితం పెద్దలు వివాహం జరిపించారు భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో సుష్మ నరసరావుపేట పోలీస్ స్టేషన్‌లో భర్త పై ఫిర్యాదు చేసింది మనస్థాపానికి గురైన మోజెస్ స్వగ్రామం చేరుకొని పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మోజస్ కు గతంలో మరో యువతితో వివాహం జరగగా ఆమె మరణించింది. సుష్మాను రెండవ వివాహం చేసుకున్నాడు. మోజెస్ తల్లి దేవమ్మ ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

నేడు 'స్పందన' రద్దు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో ప్రతి సోమవారంనిర్వహించే స్పందన కార్యక్రమంలో సంక్రాంతి సందర్భంగా ఈసోమవారం శెలవు కావడం వల్ల రద్దు చేసినట్టు ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్, నగరకమిషనర్ చేకూరి కీర్తి వేర్వేరు ప్రకటనలో తెలిపారు.

జీవో నెంబర్ 77 ప్రతులు దహనం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



భోగి మంటల్లో జీవో నెంబర్ 77 ప్రతులను ఎస్ఎఫ్ఐ నాయకులు ఆది వారం దహనం చేశారు. జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దుగ్గి అమూల్య డిమాండ్ చేశారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లా డుతూ పిజి విద్యా ర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాలను రద్దు చేస్తూ ఈ జీవోను తీసుకొచ్చిందని విమర్శించారు. పోస్టు గ్రాడ్యు యేషన్ చదివే పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణం ఆ జీవోను రుద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానం ప్రతులను కూడా భోగి మంటల్లో తగులబెట్టారు. ఎస్ఎఫ్ఐ నాయకులు అమృతవర్షిని, శిరీషా, సాయి కుమార్, సాయి సంజయ్, బాజీ, శైలు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీరుస్తున్న డాక్టర్ కడియాల

ప్రజాశక్తి -పల్నాడు జిల్లా



అన్నం తింటున్న పేద ప్రజలు

పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు టిడిపి ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూసివేయించిన విషయం తెలిసిందే. స్థానిక పల్నాడు రోడ్డులో పువ్వాడ హాస్పిటల్ దగ్గర టిడిపి డాక్టర్స్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్ ఆధ్వర్యంలో శనివారం నాటికి 151 రోజులుగా అన్నదాన కార్యక్రమం చేస్తున్నారు. అన్నా క్యాంటిన్ లో రూ.5 భోజనం అందించగా ప్రస్తుతం సొంత నిధులతో ఉచితంగా నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కడియాల తెలిపారు. సేవా కార్యక్రమానికి రాజకీయానికి సంబంధం లేదని డాక్టర్ కడియాల తెలిపారు. కార్మికులు, సాధువులు, భవన నిర్మాణ కార్మికులు, పెయింటింగ్ పనిచేసేవారు వివిధ రకాల కార్మికులు రోజుకు 500 మంది వరకు భోజనం చేస్తున్నారన్నారు. పేదలకు భోజన వసతి ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతప్తి కలిగిస్తుందని డాక్టర్ కడియాల అన్నారు. భోజనం చేసేందుకు వచ్చిన పేద ప్రజలు మాట్లాడుతూ రోజు కూలి పనికి వెళ్లి ఉదయం అల్పాహారానికి రూ.50 భోజనం చేసేందుకు రూ 100 వరకు పెట్టి తినాల్సిన పరిస్థితి అన్నారు. కూలి డబ్బుల్లో సగం కడుపు నింపుకోవడానికి చార్జీలకే ఖర్చవుతున్నాయని సగం డబ్బులు మాత్రమే ఇంటికి తీసుకు వెళ్తున్నామని డాక్టర్ కడియాల ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో హోం గార్డు మృతి

ప్రజాశక్తి-నకరికల్లు



సాయిబాబా
(ఫైల్ ఫోటో)

లారీ కిందపడి హోం గార్డు మృతి చెందిన సం ఘటన మండల కేంద్రమైన నకరికల్లు లోని అద్దంకి-నార్కెట్ పల్లి రాష్ట్ర రహదారిపై చోటు చేసుకుంది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం గుండ్లపల్లికి చెందిన కోలుమల సాయి బాబా (43) నరసరావుపేట పోలీస్ విభాగంలో ట్రాఫిక్ హోంగార్డుగా పని చేస్తున్నాడు. ప్రతిరోజులాగా ఆదివారం ఉదయం డ్యూటీ కి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా నకరికల్లు లోని అద్దంకి - నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిపై ద్విచక్ర వాహ నంపై నుంచి జారి లారీ కింద పడడంతో తలపై నుంచి లారీ వెళ్లడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరస రావ ్రపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. హోంగార్డు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. మృతునికి భార్యా పిల్లలు ఉన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరి మృతి

ప్రజాశక్తి-నకరికల్లు

ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అడ్డరోడ్డు గ్రామానికి చెందిన బైరెడ్డి ఆదినారాయణ రెడ్డి 34సం. ద్విచక్ర వాహనంపై రొంపిచర్ల వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. మతిని తండ్రి బైరెడ్డి తిరుపతిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

భోగి మంటలతో 'పండగ'ను ప్రారంభించిన కలెక్టర్



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట సత్తెనపల్లి రోడ్డులోని జిల్లా క్రీడా ప్రాంగణంలో రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు, భోగి మంటలు, పల్లె పాటలు, నూతన వస్త్రాలను ధరించి, గంగిరెద్దులు, చిన్నారులకు భోగి పండ్లు పోసి, బొమ్మలకొలువులతో ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి దంపతులు, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ దంపతులు, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, డిఆర్ఓ వినాయకం దంపతులు జిల్లా అధికారులు పాల్గొని వేడుకలు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధికారులతో ఆటలు ఆడి పాటలు పాడారు. హరిదాసుల పాటలు,తొలత గంగిరెద్దులతో సందడి చేశారు. అనంతరం భోగి మంటలను వేసి భోగి మంటల చుట్టూ పాటలు పాడుతూ ఆటలాడుతూ కలిసి తిరిగారు. జిల్లా కలెక్టర్ దంపతులు, జాయింట్ కలెక్టర్ దంపతులు, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం కొత్త బియ్యం, పాలతో, చక్కెరను కలిపి చక్కెర పొంగలి చేసి అందరికీ పంచి పెట్టారు. పిల్లల తలపై భోగి పండ్లు పోసి చిన్నారులను దీవించారు.

సత్తెనపల్లిలో భోగి వేడుకలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

నవరత్నాల పేరుతో వైసిపి ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపిందని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. పట్టణం లోని 12వ వార్డు వీరాంజనేయనగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన భోగి వేడుకల్లో కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా భోగి సంక్రాంతి సంబరాలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. చిన్నారులకు భోగి పళ్ళు పోసి వారిని ఆశీర్వదించారు. ముగ్గులు పోటీలను తిలకించి బహుమతి ప్రదానం చేశారు.

సంక్రాంతి ప్రతి ఇంటా సిరులు నింపాలి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

సంక్రాంతి ప్రతి ఇంటా సిరులు నింపాలని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శేరెడ్డి గోపిరెడ్డి అన్నారు.ఆదివారం విజయపురిసౌత్ లో సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక మత్యకారులు గోపిరెడ్డి ని ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

విజేతలకు బహుమతి ప్రదానం

ప్రజాశక్తి - వినుకొండ

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వినుకొండ యుటిఎఫ్ ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో ప్రాంతీయ కార్యాలయంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో యం.కళావతి ప్రథమ స్థానంలో నిలువగా కె.అంజమ్మ, జి. సుజాతలు ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. విజేతలకు విశ్రాంత ఉపాధ్యాయులు జి.నాగేంద్రుడు బహుమతులు అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు యం. రవిబాబు, ఆర్. అజయ్ కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.ఎ. జిలాని, సీనియర్ నాయకులు జి.సాంబశివరావు, ఇ.వెంకట రెడ్డి, మండల బాధ్యులు జి.ప్రసాదు, సి.హెచ్. మల్లికార్జున్, డి. మస్తాన్, జి.రామారావు, బి.రామాంజనేయులు, పి.విజయలక్ష్మి, ఆర్.ఉదయలక్ష్మి, జి.శ్రీనివాసరావు, కె.మోహన సుబ్బరాయ శర్మ లు పాల్గొన్నారు.

యడ్లపాడులో సంక్రాంతి క్రీడా పోటీలు

ప్రజాశక్తి - యడ్లపాడు

సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల మహిళలకు పలు విభా గాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు పుడమి గ్రూప్స్ అధినేత ముత్తవరపు సురేష్‌బాబు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రచ్చబండ సెంటర్‌లో రంగవల్లుల పోటీలు ప్రారంభమవుతాయన్నారు.

జీవో ప్రతులు దహనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజాగ్రహ జ్వాలల్లో రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం భస్మం అయిపోవటం ఖాయమని తెలుగు యువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం 'కీడు తొలగాలి - ఎపి వెలగాలి' కార్యక్రమంలో భాగంగా జిల్లా టిడిపి కార్యాలయం వద్ద భోగీ మంటల్లో వైసిపి ఎన్నికల మేనిఫెస్టో,ప్రతిపక్షాలపై అక్రమంగా నమోదుచేసిన కేసుల ఎఫ్ఐఆర్‌లు, ఖాళీ జాబ్ క్యాలెండర్లు, వేసి దహనం చేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో టెంట్ హౌస్ వస్తువులు దగ్ధం

ప్రజాశక్తి - యడ్లపాడు



షార్ట్ సర్క్యూట్ కారణంగా టెంట్ హౌస్ లోని వస్తువులు పూర్తిగా దగ్ధమైన ఘటన శనివారం అర్ధరాత్రి సమయంలో బోయ పాలెం - ఉన్నవ దారిలో జరిగింది. ప్రత్తిపాడు గ్రామానికి చెం దిన చిన్న నరేష్ బోయపాలెం గ్రామానికి చెందిన ఎ. వీర బ్రహ్మం పెంకుటిల్లును అద్దెకు తీసుకొని పదేళ్లుగా టెంట్ హౌస్ నిర్వహిస్తున్నాడు. అగ్నిప్రమాద ఘటనలో కుర్చీలు, వాటర్ డ్రమ్ములు, సోఫా సెట్లు మొదలైనవి పూర్తిగా కాలిపోయాయి. చిలకలూరిపేట ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలు ఆర్పారు.

కోడి పందేల నిర్వాహకుల అరెస్టు

ప్రజాశక్తి- తాడికొండ

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిడుముక్కలో గుట్టు చప్పుడు కాకుండా కొండ ప్రాంతంలో రహ స్యంగా కోడి పందేలు నిర్వహిస్తున్న నిర్వాహకులను పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుండి మూడు పుంజులను స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులు జూట్రూ శ్రీనివాస్, గడ్డిపాటి బుచ్చిబాబు పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరసనన్నట్లు సిఐ సిహెచ్ ప్రభాకర్ రావు తెలిపారు.

దంత సమస్యల్ని నిర్లక్ష్యం చేయొద్దు

దంత వైద్య నిపుణులు డాక్టర్ జె.పి .భరత్

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

మన నోటిలో ఎన్నో రకాల సూక్ష్మజీవులు ఉంటాయని నోరు పరిశుభ్రంగా ఉంచుకోకపోతే, ఆ క్రిములు దంతాలపై, చిగుళ్ళపై ,దవడల పై ప్రభావం చూపి అనేక రకాల వ్యాధులకు కారణం అవుతాయని కప డెంటల్ క్లినిక్, దంత వైద్య నిపుణులు డాక్టర్ జె.పి. భరత్ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక 2/1 బ్రాడీపేట లోని ఎస్ .హెచ్. ఓ .సమావేశం మందిరంలో ఎస్. హెచ్ .ఓ .హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరంలో డాక్టర్ భరత్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ఎస్. హెచ్ .ఓ అధ్యక్షులు డాక్టర్ టి సేవ కుమార్ సారధ్యం వహించారు. డాక్టర్ జె.పి .భరత్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ మధుమేహ పద్ధతులు ,దీర్ఘకాలం మందులు వాడే వారిలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల సూక్ష్మజీవులు మరింత విజృంభించి కొన్ని రకాల ప్రాణాంతక వ్యాధులకు దారి తీస్తాయన్నారు. వైద్య శిబిరంలో వి. సదాశివరావు , కంచర్ల బాలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ జె.పి .భరత్ దంత సమస్యల బాధితులను పరీక్షించారు.

చర్చల పేరిట కాలయాపన తగదు

- 34 వ రోజుకు అంగన్వాడీల సమ్మె
- 'జగనన్నకు చెబుదాం..సంతకాల సేకరణ'ను ప్రారంభించిన సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ప్రతిపక్ష నేత హోదాలో జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను , ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నరసరావుపేటలో అంగ న్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 34వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరం వద్ద 'జగనన్నకు చెబుదాం, కోటి సంతకాల సేకరణ ' కార్యక్రమాన్ని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్చల పేరిట ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. చర్చలు సఫలం కాకుండా దౌర్జన్యం, బెదిరింపులు చేసే పద్ధతిలో అంగన్వాడీల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిలు రాష్ట్రంలో లక్ష మందికి పైగా ఉన్న అంగ న్వాడీలను అంద రిని తొలగిస్తామని చెప్ప డం విడ్డూరంగా ఉందన్నారు. అంగన్వా డిలను తొలగించే హక్కు ప్రభుత్వానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. తమ న్యాయ మైన సమస్యల పరిష్కారం కోసం నెల రోజుల ముందే సమ్మె నోటీసు అందజేసి చట్టబద్ధంగా సమ్మె చేస్తుంటే, సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు రకరకాల కుట్రలు పన్ని చివరకు ఎస్మా చట్టం తీసుకువచ్చి షోకాజు నోటీసులు జారీ చేసిందన్నారు. సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాల్సిన ప్రభు త్వం సమ్మె విచ్ఛిన్న దిశగా వ్యవహరించ డం దుర్మార్గమన్నారు. ఎన్ని రకాల నిర్బంధాలు ప్రయోగించినా అంగన్వాడీలు భయపడకుండా సమ్మె కొనసాగిస్తున్నారని ప్రభుత్వం అంగ న్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలపై రాజ కీయ వేధింపులు ఎక్కువయ్యాయని మండ ిపడ్డారు. అంగ౯న్వాడీల పట్ల అధికారులు కూడా హద్దు మీరి ప్రవర్తిస్తున్నారని, అవ సరమైతే అధికారుల తీరుకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో ఇతర ప్రజా సంఘా లను రాజకీయ పార్టీలు ఐక్యం చేసి పోరా టం చేస్తామని హెచ్చరించారు. కోటి సంత కాలు సేకరించి ప్రభుత్వానికి పంపు తామని అప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీల సమస్యలు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవి ష్యత్తులో జరిగే పరి ణామాలకు ప్రభుత్వం బాధ్యత వహిం చాల్సి ఉంటుందని హెచ్చ రించారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం అంగన్వాడీ లకు అనేక హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలను పరిష్కరించకపోగా అంగన్వాడీ లను రోడ్డును వేయడం సమంజసం కాదన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెపి మెటిల్డా దేవి, గుంటూరు మల్లేశ్వరిలు మాట్లాడుతూ బెదిరింపు లను ఎస్మా, షోకాజు నోటీసుల ద్వారా అంగన్వాడీలను కూడా బెదర గొట్టాలని చూసిన ప్రభుత్వాన్ని వారు ధైర్యంగా ఎదుర్కొంటారన్నారు. అంగన్వా డీలను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, ఉచిత బీమా సౌకర్యం, మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా గుర్తిం చడం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీ కార్యకర్తలకు వర్తింపజేయాలని డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ప్రభుత్వం ఎన్ని విధాలుగా బెదిరింపులకు పాల్పడినా భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిలార్ మసూద్, యూనియన్ నాయ కులు బి.నిర్మల, యు.పద్మ సాయి, బివి రమణ, డి.మాధవి పాల్గొన్నారు.



నరసరావుపేటలో సంతకం చేసి నిరసన తెలుపుతున్న గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి - మాచర్ల

పండగ రోజున కూడా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె శిబిరంలోనే గడి పారు. సమ్మె శిబిరంలోనే భోగి మంటలు వేసి అందులో ప్రభుత్వం జారీ చేసిన ఎస్మా చట్టం జీవో కాపీలను దహనం చేశారు తమ సమస్యలు పరిష్కరించే వరకు వెన కడుగు వేసేది లేదని టీచర్లు,ఆయాలు స్పష్టం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సైదమ్మ, ఇందిరా అనంతలక్ష్మి, నాగమణి, చిలకమ్మ, రుక్మిణి , ఉషారాణి పాల్గొన్నారు .



మాచర్లలో..

ప్రజాశక్తి - చిలకలూరిపేట :

స్థానిక శాఖా గ్రంథాలయం వద్ద జీవో నెంబర్ 2 ప్రతులను భోగి మం టలలో దహనం చేశారు. అఖిల పక్ష నాయకులు ఉదయం 5 గంటలకు ఈ ప్రతులను దహనం చేశారు. సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి హక్కులను రెవిన్యూ శాఖకు బద లాయింపు ప్రతులనూ, యుటిఎఫ్ ఉపా ధ్యాయుల జీవో 117 ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ పల్నా డు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులపై ప్రభు త్వం దుర్మార్గంగా వ్యవహరి స్తోందన్నారు. సిపిఎస్ బదులు జిపిఎస్,పిఆర్‌సి, పిఎఫ్ లోన్ కోసం రెండేళ్ల క్రితం పెడితే ఇప్పుడు ఇస్తున్నా రన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

అంగన్వాడీల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వేతనాలు పెంపు, గ్రాడ్యుటీపెంపు తది తర డిమాండ్ల సాధన కోసం అనేక రూ పాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నా, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్లుగా ఉండటం విచారకరమని తెలి పారు. అంగన్వాడీల సమ్మెకు తమ పార్టీ పరిపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొ న్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రామకృష్ణ, కె.ఆనంద్, బి.రవితేజ ఉన్నారు.



చిలకలూరిపేటలో జీవో నెంబర్ 2 ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేస్తున్న అఖిలపక్షం నాయకులు



మాట్లాడుతున్న ఎమ్మెల్సి కెఎస్ లక్ష్మణ్‌రావు

21న 'మండలిలో మాస్టారు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మాజీ ఎమ్మెల్సీ విటాపు బాలసుబ్రమణ్యం రాసిన 'మండలిలో మాస్టారు' పుస్తకావిష్కరణ కార్యక్రమం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన గుంటూరులో ఉంటుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణ్‌రావు తెలి పారు. ఆదివారం సాయంత్రం స్థానిక సిపిఎం కార్యాలయం సిద్దయ్య విజ్ఞాన కేం ద్రంలో నిర్వహించిన పాత్రికే యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 16 ఏళ్లపాటు ఎమ్మెల్సీగా ఉన్న బాల సుబ్రమణ్యం, తాను శాసన మండలి లో చేసిన ఉప న్యాసాలను సంకలనంగా తీసుకు వచ్చారన్నారు. దీనిని జన విజ్ఞాన వేదిక (జెవివి) ప్రచురణల విభాగం ప్రజల ఉపయో గం కోసం పుస్తకంగా తీసుకు వచ్చిం దన్నారు. పుస్తకం కావ లసిన వారు జెవివి ప్రతినిధులను సంప్రదించాలన్నారు. గుంటూరులోని ఎన్‌జిఒ కళ్యాణ మంటపంలో జరిగే పుస్తకావిష్కరణకు అందరిని ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామారావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి.బుజ్జిబాబు, డివిజన్ ప్రధాన కార్యదర్శికె. శ్రీనివాసరెడ్డి, డా.పివి సుబ్బారావు, విన్సెంట్‌పాల్, మల్లీశ్వరరావు, తిరుపతి స్వామి, రాజేష్, జాఫర్, సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

సమ్మెకు సంఘీభావంగా కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - చిలకలూరిపేట : అంగన్వాడీలకు అతి తక్కువ జీతా లు ఇవ్వటం నేరమని ,వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎస్మా చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రజాసంఘాల నాయకులు కౌలు రైతు సంఘం అంగన్వాడీల సమ్మెకు సంఘీ భావంగా ముద్రిం చిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏలూరు,చిలకలూరిపేట, మానుకొండవారిపాలెం,దండ మూడి, గొట్టిపాడు, మిట్టపాలెం, నాగభైరువారిపాలెం, గోరంట్లవారిపాలెం, ఈపూరువారిపాలెం, పసుమర్రు తదితర గ్రామాల్లో ఆదివారం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పేరుబోయిన వెంక టేశ్వర్లు, కౌలు రైతు సంఘం చిలకలూరిపేట డివిజన్ అధ్యక్షులు సాతులూరి లూథర్,కెవిపిఎస్ జిలా సహాయ కార్య దర్శి ఎం.విల్సన్ మాట్లాడారు. ధనికుల చిన్నారులకు చిల్డ్రన్స్ కేర్‌లు ఉన్నాయని, పేదలకు నిరుపేదల పిల్లలకు ఈ అంగ న్వాడీ కేంద్రాలే దిక్కు అన్నారు. కూలీ నాలి చేసుకునే పేదల పిల్లలకు తల్లి తండ్రి అయి సేవలను, పోషక ఆహారాన్ని అంది స్తున్న ఈ కేంద్రాల నిర్వాహకులను 34 రోజులుగా రోడ్ల పాలు చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి అంగన్వాడీలకు న్యాయ మైన కోరి కలను వెంటనే ఆమోదించి వారిపై ఉ పయోగించిన ఎస్మా చట్టాన్ని రద్దు చేసి ఈ దీక్షలు ఆపించాలన్నారు.

భోగి మంటల్లో ఎస్మా ప్రతులు, షోకాజులు


గుంటూరు


పెదకాకాని

ప్రజాశక్తి-గుంటూరు

వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర డిమాండ్లతో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె 34వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో పండుగ రోజూ నిరసన తెలిపారు. భోగి సందర్భంగా సమ్మె శిబిరం వద్ద భోగి మంట వేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగిస్తూ విడుదల చేసిన జిఒ 2ను నిరశిస్తూ ఉత్తర్వుల ప్రతుల్ని భోగి మంటల్లో దహనం చేసి నిరసన తెలిపారు. సమ్మె శిబిరంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి పాల్గొని అంగన్‌వాడీలకు మద్దతుగా మట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు విస్మరించి, అంగన్‌వాడీల పట్ల అత్యంత నియంతృత్వంగా ప్రవర్తిస్తోందన్నారు. ప్రభుత్వం ఇదే ధోరణి అవలంబిస్తే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నగర తూర్పు, పశ్చిమ ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిన్న వెంకాయమ్మ, టి.రాధ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు, తాడికొండ

సమ్మె శిబిరాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలతో కలిసి చిన్నారులపై భోగి పళ్లు పోసి ఆశీర్వదించారు. అనంతరం రమాదేవి మాట్లాడుతూ సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరాలకు అనుగుణంగా జీతాలు పెంచాలంటే డబ్బుల్లేవని చెప్పడం సిగ్గుచేటన్నారు. పైగా అంగన్వాడీలపై ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రవి, ఎం.భాగ్యరాజు, సిఐటియు నాయకులు పి.బాబురావు, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు స్వర్ణలత, కరీమున్, నాయకులు రజని, అన్నామణి, విజయలక్ష్మి, సునీత శంషాద్, తులసి, సరళ, మల్లీశ్వరి పాల్గొన్నారు. తాడికొండ పోలీస్‌స్టేషన్ శిబిరాన్ని రమాదేవి సందర్శించి సంఘీభావం తెలిపారు. గతంలో ఎస్మా ప్రయోగించిన ప్రభుత్వాలు తిరిగి అధికారం చేజిక్కించుకోలేదని, ఇది ఒక గుణపాఠం గా ఉంటుందని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులుసమ్మెకు మద్దతు తెలపడంతోపాటు ఎస్మా జీవోలను మంటల్లో దహనం చేశారు. ఎం.కోటేశ్వరరావు, గాంధీ రాంమోహనరావు, భాస్కరరావు, పూర్ణచంద్రరావు, గోపాలకృష్ణ, షరీఫ్, రఫీ, బాబు, అనిల్ పాల్గొన్నారు.

- 34వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె
- శిబిరాన్ని సందర్శించిన ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి
- రైతు సంఘం సంతకాల సేకరణ


తాడేపల్లి


దుగ్గిరాల


తెనాలి

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

సమస్యలను పరిష్కరించకపోతే అందోళనను ఉధృతం చేస్తామని, అన్ని రాజకీయ పార్టీలను సంప్రదించి రాష్ట్ర బంద్‌కు పూనుకుంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పెదకాకానిలో సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎస్మా జీవోలను అంగన్వాడీలతో కలిసి భోగి మంటల్లో దహనం చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.శివాజీ, యూనియన్ నాయకురాలు కె.రాజ్యలక్ష్మి, పి.కనకవల్లి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

జిఒ 2 ప్రతులను భోగి మంటల్లో దహనం చేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులు వి.దుర్గారావు, సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వర్లు, సుందరయ్య సేవా సమితి కన్వీనర్ జి.సుబ్బారెడ్డి మాట్లాడారు. ఇ.దుర్గారావు, అంగన్‌వాడీలు మాధురి, వరలక్ష్మి, మాణిక్యం, లక్ష్మి, సుజాత, భవానీ, శ్రీదేవి, సరళ, తబిత పాల్గొన్నారు. అంగన్‌వాడీలకు సంఘీభావంగా రైతు సంఘం ఆధ్వర్యంలో ఉండవల్లి సెంటర్‌లో సంతకాలు సేకరించారు. సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు మాట్లాడారు. డి.వెంకటరెడ్డి, టి.జగదీశ్వరరెడ్డి, ఎస్‌కె పీరూ సాహెబ్, బక్కిరెడ్డి, రామారావు, పి.గాంధీ పాల్గొన్నారు.


తుళ్లూరు, తాడికొండ




పొన్నూరు


పెదనందిపాడు

ప్రజాశక్తి - దుగ్గిరాల, పెదనందిపాడు రూరల్

ఎస్మా జీవో ప్రతులను దహనం చేశారు. అంగన్వాడీలు, సిఐటియు నాయకులు సరస్వతి, జయ, నాగమణి, వెంకటేశ్వరమ్మ, జె.బాలరాజు, పోతురాజు, శివకుమారి కార్యదర్శి శ్రీదేవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : సమ్మె శిబిరంలో భోగి మంటల్లో ఎస్మా జీవో ప్రతులను దహనం చేశారు. నాయకులు ఎం.వి సుకన్య, డి.పద్మజ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు : సమ్మె శిబిరాన్ని యుటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి నాగేశ్వరరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. పోరాట నిధిగా రూ.3 వేలు అందించారు. అనంతరం ఎస్మా జీవో ప్రతులను దహనం చేశారు. సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ హనుమంతరావు సమ్మె శిబిరాన్ని ప్రారంభించగా సుమలత, మంజూష, తిరుపతమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలిరూరల్ : సమ్మె శిబిరాన్ని సిపిఎం, సిఐటియు నాయకులు బాబూప్రసాద్, హుస్సేన్‌వలి సందర్శించి మద్దతు తెలిపారు. పిల్లలకు భోగిపళ్ళు పోసి ఆశీర్వదించారు. అనంతరం భోగి మంటల్లో జీవో ప్రతులు, షోకాజ్ నోటీసులు దహనం చేశారు. నాయకులు పి.పావని, ఎవిఎన్ కు మారి, కె.జ్యోతి, విజ యలక్ష్మి, రాధా కుమారి, లావణ్య, హసీనా బేగం, నాగమణి, శాంత, జానకి, రాధిక, శాంత కుమారి, పుష్ప, రజియా బేగం, పద్మ సుఫియా పాల్గొన్నారు.

కోడి పందేల నివారణకు కమిటీలు

ప్రజాశక్తి-గుంటూరు : రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాల్టీ టూ యానిమల్ యాక్ట్ 1960, 1974 యాక్ట్‌లోని నిబంధనలు అమలులో సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో కోడి పందేలను నిరోధించేందుకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కోడిపందేలు జరగకుండా పర్యవేక్షణకు మండలాలు, రెవెన్యూ డివిజన్ల వారీగా రెవెన్యూ, పోలీస్ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ఏ మండలాల్లో అయితే కోడి పందేలు జరుగుతాయో వాటిపై గట్టి నిఘా పెట్టాలని రెవెన్యూ, పోలీసు శాఖలను ఆదేశించారు. ఒక్కో మండలానికి తహశీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు కానిస్టేబుళ్లు, జీవరక్ష సంఘం, జంతు సంక్షేమ సంఘాల ప్రతినిధులతో బృందాలను నియమించారు. మండల బృందానికి సంబంధిత తహసీల్దార్ నేతృత్వం వహిస్తారన్నారు. గుంటూరు తూర్పు, పశ్చిమ, మేడికొండూరు, పెదకాకాని, పెదనందిపాడు, పిరంగిపురం, ప్రత్తిపాడు, తాడికొండ, తుళ్లూరు, వట్టిచెరుకూరు, చేబ్రోలు, దుగ్గిరాల, కాకుమాను, కొల్లిపర, పొన్నూరు, తాడేపల్లి, తెనాలి, మంగళగిరికి బృందాలను నియమించారు. ఈ జాయింట్ ఇనెస్పెక్షన్ టీంలు ఒక ఫొటోగ్రాఫర్ని నియమించుకొని తక్షణమే నిఘా పెట్టాలని ఆదేశించారు. గుంటూరు, తెనాలి డివిజన్లకు వేర్వేరుగా కమిటీలను నియమించినట్లు చెప్పారు. గుంటూరు డివిజన్ కమిటీకి ఆర్డీవో పి.శ్రీకర్ , ఎస్‌డీపీవో నార్త్, సౌత్, ఈస్ట్, వెస్ట్, తుళ్ళూరు ఎస్‌డీపివోలను నియమించారు. తెనాలి డివిజన్ కమిటీలో సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, ఎస్‌డీపీవో తెనాలిలను నియమించారు. హైకోర్టు తీర్పు పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలని ఎస్పీ, మున్సిపల్ కమిషనర్‌ను, పశుసంవర్ధక శాఖ జేడీకి సూచించారు. ఈనెల 18వ తేదీ వరకు నిఘా బృందాలు పర్యవేక్షించాలని ఆదేశించారు. దాడుల్లో సీజ్ చేసిన నగదు, కోడి కత్తులు వంటివి నివేదికల రూపంలో అందించాలన్నారు. ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

నిత్యావసరాలు, దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు : కొత్తపేటలోని శ్రీహనుమాన్ ఆదర్శ సేవా సమితి కార్యాలయంలో సంస్థ అధ్యక్షులు మామిడి మురళికృష్ణ ఆధ్వర్యంలో వంద మంది వృద్ధులు, వికలాంగులకు బియ్యం, 10 రకాల నిత్యావసర సరుకులు ఆదివారం పంపిణీ చేశారు. సంస్థ పూర్వ అధ్యక్షులు నేరెళ్ల కొండలరావు వారి షష్టిపూర్తి సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు.

'వరికెపూడిశెల'కు నిధులు కేటాయించండి

రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షాల డిమాండ్

ప్రజాశక్తి - వినుకొండ

వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం 1670 ఓట్లు నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. వినుకొండ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం ఆమ్ఆద్మీ నాయకులు రూబెన్ అధ్యక్షతన వరికపూడిశెల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుతో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా, కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తుండడంతో సీఎం జగన్మోహన్ రెడ్డి వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి నామమాత్రపు శంకుస్థాపనలు చేసి పల్నాడు ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రాజెక్టు పై జగన్మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని స్పష్టం చేశారు. పల్నాడు ప్రాంత ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉన్న చంద్రబాబు నాయుడు నాడు రూ.340 కోట్లు నిధులు కేటాయించి జీవో విడుదల చేసి అటవీ అనుమతులకు కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. నదుల అనుసంధానంతో సాగునీరు అందించి రైతు ఆదాయం పెంచి ఆర్థికంగా నిలిచేందుకు చంద్ర బాబు నాడు కృషి చేస్తే జగన్ రెడ్డి రెతులను దగా చేశాడని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయలేకపోతే ప్రజలకు మొహం చూపనని ఎన్నికలకు ముందు చెప్పిన వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారని దుయ్యబడ్డారు. వరికపూడిశెల అంశం పల్నాడు జిల్లా మేనిఫెస్టోలో పెట్టడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టు నిర్మించడం నా జీవిత ఆశయంగా తీసుకొని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 21వ తేదీన అఖిలపక్షాల ఆధ్వర్యంలో వరికపూడిశెల ప్రాంతాన్ని



సందర్శిస్తామని చెప్పారు. రూ. 1670 కోట్లు నిధులు కేటాయించి జీవో విడుదల చేసి వెంటనే పనులు ప్రారంభించాలని అఖిలపక్ష రౌండ్ టేబుల్ లో నాయకులు తీర్మానం చేశారు. అనంతరం స్థానిక పల్నాడు రోడ్డులో మానవహారం గా ఏర్పడి నిరసన తెలిపారు.సమావేశంలో సిపిఎం నాయకులు కె.హనుమంత్ రెడ్డి, బొం కూరి వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది సి హెచ్ ఎన్ ఎల్ మూర్తి, పిడిఎం రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరరావు, మస్తాన్వలి, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు హనుమాన్ నాయక్, సిపిఐ నాయకులు మారుతి వరప్రసాద్, శ్రీను, రాము, టిడిపి నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, గుంటూరు హనుమంత రావు, వెల్దుర్తి కి చెందిన జలసాధన కమిటీ నాయకులు కోటయ్య, పల్నాడు శ్రీను ,వెంకట రామిరెడ్డి, హనుమంతు నాయక్, బీసీ సంఘం నాయకులు నాగమల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై అక్రమ కేసులు తగదు





ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగ, ఉపాధ్యాయులను శత్రువులుగా చూస్తూ, తమకు రావాల్సిన బకాయిలను సైతం ప్రభుత్వం వాడుకుని, బకాయిలు అడిగినందుకు తిరిగి ఉద్యోగ ఉపాధ్యాయుల పైనే ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతున్నారని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్నం శ్రీనివాసరావు అన్నారు. సత్తెనపల్లి యుటిఎఫ్ కార్యా లయం వద్ద ఆదివారం ప్రభుత్వ వైఖరికి నిరసనగా యుటిఎఫ్ సత్తెనపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఖరి ప్రకటనల పేపర్ కటింగ్ లను భోగి మంటల్లో వేసి దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పిఆర్సిడిఎ ఎరియర్లు రూ.7,382 కోట్లు, సరెండర్ లీవ్ బకాయిలు రూ.4,500 కోట్లు, ఏపీజిఎల్ఐ క్లైములు రూ.330 కోట్లు వెంటనే విడుదల చేయాలని, 12వ పి.ఆర్.సి విధి విధానాలు వెంటనే రూపొందించాలని, పిఆర్సి వచ్చే వరకూ 30 శాతం ఇంటరియమ్ రిలీఫ్ ప్రకటించాలని కోరారు. బకాయిలు చెల్లించే వరకు యుటిఎఫ్ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటరావు, సత్తెనపల్లి గౌరవాధ్యక్షులు శేషిరెడ్డి, సహాధ్యక్షులు పాలెపోగు రమేష్ ,మహిళా ఉపాధ్యాయుణులు నీలి పద్మావతి, అనురాధ,ఉపాధ్యాయులు శేషగిరి,కాపు నరసింహారావు, బషీర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు భోగి మంటల్లో ప్రభుత్వ వైఖరి దహన కార్యక్రమంలో ప్రభుత్వ హామీలు మరియు వైఖరిని తప్పుపడుతూ పేపర్ క్లిపింగ్స్ ని తగల బెట్టే కార్యక్రమం యుటిఎఫ్ వినుకొండ ప్రాంతీయ శాఖలు ఈరోజు ఉదయం 7 గంటలకు చేపట్టాయి. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు యం. రవిబాబు, ఆర్. అజయ్ కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.ఎ. జిలాని, రాష్ట్ర కౌన్సిలర్ యం. పోలయ్య మరియు మండల బాధ్యులు డి. రవికుమార్, జి. ప్రసాద్, డి. మస్తాన్, సి.హెచ్. మల్లికార్జున్, సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు హనుమంత రెడ్డి పాల్గొన్నారు.

సుప్రీం తీర్పుపై హర్షం

ప్రజాశక్తి - చిలకలూరిపేట



సుప్రీం కోర్టు ఇటీవల వెలు వరించిన గుజరాత్ అత్యా చార బాధితురాలు బిల్కిస్ భానో తీర్పుకు సంఘీభావం తెలు పుతూ ఆదివారం పట్టణంలో హర్షాతీరేక ర్యాలీ జరిగింది. రిటైర్డ్ ఎక్సైజ్ సిఐ గోరంట్ల నారాయణ ఆధ్వర్యంలో చిలకలూరి పేట ప్రజా సంఘాల సహకారంతో నిర్వహించిన ఈ ర్యాలీలో పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జ్ ఎం.రాధాకృష్ణ,సిపిఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు పి.రామారావు,బొంత భగత్ సింగ్, లోకసత్తా నాయకులు భాను ప్రసాద్, వైకెసి పార్టీ నాయకులు వి.ముత్తయ్య, జనక్రాంతి పార్టీ నాయకులు గౌస్ బాషా, హుడా సొసైటీ అధ్యక్షులు అబ్బాస్ ఖాన్, జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.బుజ్జిబాబు, వినియోగదారుల సంఘం అధ్యక్షులు ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.

అసోసియేషన్ ప్రెసిడెంట్గా మన్నం కృష్ణకుమార్

ప్రజాశక్తి - వినుకొండ

సిమెంట్ కొట్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ గా మన్నం కృష్ణకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2024 సంవత్సరానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు.స్థానిక వెల్లటూరు రోడ్డులోని అసోసియేషన్ బిల్డింగ్లో ఆదివార సమావేశం జరిగింది. గౌరవాధ్యక్షులుగా సాదినేని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జరిగే మస్తాన్ రావు, కోశాధికారిగా గర్రె అనిల్ కుమార్ , ఉపాధ్యక్షులు గంధం శ్రీనివాసరెడ్డి, జాయింట్ సెక్రెటరీ వీరు.

ప్రజా వ్యతిరేక భూ హక్కు చట్టం రద్దు చేయండి

ప్రజాశక్తి -కారంపూడి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూహక్కు చట్టాన్ని వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆదివారం కారంపూడి లో భూహక్కు చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో భోగిమంటలలో భూహక్కు చట్టం ప్రతులను తగలబెట్టారు. సిపిఐ పార్టీ మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి మేకపోతు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. మండల కార్య దర్శి షేక్ సైదా, మండల సహాయ కార్యదర్శులు కె. వెంకట శివయ్య, ఎం.చిన్నకోటిరెడ్డి, ఒప్పిచర్ల కార్యదర్శి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

సిపిఎం పార్టీ కార్యాలయంలో భారత బచావో పల్నాడు జిల్లా అధ్యక్షులు వి. కోటనాయక్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వి. కోట నాయక్ మాట్లాడుతూ ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/2023 తీసుకొచ్చి రైతులకు పెను ప్రమాదం తెచ్చిందని, ఈ చట్టాన్ని రద్దు చేయాలని తీర్మానించింది.శాశ్వత భూ సర్వే కూడా అతుకుల బొంత, ఒకరి భూములు మరో ఒకరికి రికార్డులకెక్కిస్తూ రెవెన్యూ అధికారులు చేస్తున్న మోసం అంతా ఇంత కాదు, దీనిపై పెద్ద ఎత్తున పోరాడాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నెం 512 ను వెంటనే రద్దు చేయాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. శివయ్య స్తూపం సెంటర్లో ల్యాండ్ టైటిల్ యాక్ట్ కాపీలను దహనం చేశాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వర ప్రసాద్, సిపిఎం జిల్లా నాయకులు హనుమంత రెడ్డి, జనసేన జిల్లా నాయకులు నిశ్శంకర శ్రీనివాసరావు, కె.నాగ శ్రీను రాయల్, కాంగ్రెస్, బి ఎస్ పి, ఎంఐఎం, ప్రజా సంఘాల నాయకులు తదితరులు మాట్లాడారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం భృగుబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998- 99 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. 25 సంవత్సరాల క్రితం విద్యార్థులు ఒకచోట చేరి సందడి చేశారు. ఆనాటి బాల్య మధుర స్మృతులను, చిన్ననాటి అల్లరిపనులను వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తున్న పూర్వ విద్యార్థులు గుర్తుచేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని నిర్వాహకులు లాకు పిచ్చయ్య, జక్కా నరసింహారావు, మేకల అంకమ్మరావు, ఇ.అన్నపూర్ణ, జి. నాగలక్ష్మి తెలిపారు.



లూథరన్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు లూథరన్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం జరిగింది. 1990-1995 మధ్య కాలంలో పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు 110 మంది హాజరయ్యారు. అప్పటి గురువులను సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా సరదాగా పలు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇకపై ఇలాగే కలవాలని, పాఠశాల అభివృద్ధికి తాము దోహదపడాలని తీర్మానించారు.



వైసిపి కార్యాలయంలో వాల్పోస్టర్ను ఆవిష్కరిస్తున్న చిత్రం

అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఈ నెల 19న విజయవాడలో జరగనున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలకా జైపాల్ అన్నారు. సత్తెనపల్లి వైసిపి కార్యాలయంలో ఆదివారం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు.

బార్ అసోసియేషన్ కార్యాలయంలో వేడుకలు

ప్రజాశక్తి - వినుకొండ

బార్ అసోసియేషన్ కార్యాలయంలో భోగి వేడుకలను న్యాయవాదులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భోగి మంటను అసోసియేషన్ అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భగాభోగి ముగ్గులను వేసి అలరించిన మహిళలకు ఏజిపి ఎం.ఎన్.ప్రసాద్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ శ్రీ కర్నాటి చెన్నకేశవరెడ్డి, సీనియర్ న్యాయవాదులు పీజే. లూకా, ఎమ్. ఎలీషా బాబు, గరికపాటి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ప్రాతూరు సొసైటి లంక భూముల హక్కుదారులకు పట్టాలివ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రాతూరు సొసైటీ లంక భూముల హక్కుదారులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పట్టాలివ్వాలని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. కుంచనపల్లి ఎస్సీ కాలనీలో ప్రాతూరు సొసైటీ లంక భూముల హక్కుదారుల సమావేశం రైతు సంఘం నాయకులు ఎ.రంగారావు అధ్యక్షతన శనివారం రాత్రి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త భూ హక్కు చట్టం వల్ల ప్రజలు తమ భూములపై హక్కు కోల్పోయి, తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రాతూరు సొసైటీ లంక భూములను హక్కుదారులైన దళితులు సాగు చేసుకునేందుకు వీలుగా లంక భూములను సర్వే చేసి, పట్టాలివ్వాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ కుంచనపల్లి, పాతూరు గ్రామాల్లో లబ్ధిదారులైన కౌలు రైతులు ఒక్కో ఎకరం కౌలుకు తీసుకునేందుకు రూ.60 వేల నుండి రూ.లక్ష వరకు భూ యజమానులకు కౌలు చెల్లిస్తున్నారని తెలిపారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న దళిత రైతులకు ప్రాతూరు సొసైటీ లంక భూములను సర్వే చేసి, లబ్ధిదారులైన దళితులకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు డి.వెంకటరెడ్డి, ఎ.రామారావు, కౌలురైతు సంఘం మండల క్యాదర్శి పి.కృష్ణ, ఐద్వా మండల కార్యదర్శి కె.యశోద, ఎన్.శివపార్వతి, లంక భూముల రైతులు బి.పాల్, కె.మహేశ్వరరావు, కె.జాన్, ఎన్.మత్తయ్య, ఎం.భాస్కరరావు, దేవ కరుణ, ఎస్.మరియమ్మ, ఎన్.మ్యాచ్‌పాల్ పాల్గొన్నారు.



సెయింట్ మేరీస్‌లో ఎన్‌సిసి క్యాంపు ప్రారంభం

ప్రజాశక్తి - చేబ్రోలు

స్థానిక సెయింట్ మేరీ గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ఉమెన్స్‌లో ఎన్‌సిసి 10 - ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ క్యాంపు ఆదివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కమాండెంట్ కల్నల్ ఎస్‌విఎస్ సుదర్శన్ మాట్లాడుతూ ఎన్‌సిసివ ద్వారా దేశభక్తి, సామాజిక సేవానిరతికి అలవడతాయన్నారు. 22వ తేదీ వరకు నిర్వహించే క్యాంపులో గుంటూరు జోన్ పరిధిలోని 311 మంది కేడెట్లు పాల్గొంటారని, ఫైరింగ్, డ్రిల్, టగ్‌అఫ్ వార్, వాలీ బాల్, అథ్లెటిక్స్, రన్నింగ్, క్రీడా - సాంస్కృతిక విభాగాల్లో శిక్షణుంటుందని చెప్పారు. విద్యార్థుల అభ్యున్నతిలో తామూ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని కళాశాల చైర్మన్ డాక్టర్ రెవరెండ్ కెవికె రావు అన్నారు. కార్యక్రమంలో క్యాంపస్ ఇన్‌ఛార్జి యు.శ్రీకాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ సుకేష్ కుమార్, క్యాంపు ఎస్ఎమ్ రఫీ, దిల్బాగ్ సింగ్, ఖాజావలి పాల్గొన్నారు.




కన్నుల పండువగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-దుగ్గిరాల

రంగురంగుల రంగవల్లులు గాలిపటాలు ఎగిరేస్తూ కేరింతలు పెట్టే చిన్నారులు.. సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించిన యువత.. పొంగళ్లు చేయడంలో నిమగ్నమైన మహిళలు.. రకరకాల ఆటల పోటీలు తిలకిస్తున్న ప్రజలు.. ఇలా సంక్రాంతి సంబరాల రెండో రోజైన ఆదివారం కన్నుల పండుగగా జరిగాయి. విజయవాడకు చెందిన ఓల్గా ఆర్చరీ అకాడమీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆటగాళ్లు గురి తప్పకుండా బాణాలు సంధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. తెల్లవారు జామున స్థానిక బోస్ బొమ్మ సెంటర్ వద్ద భోగిమంటల అనంతరం ఊరేగింపుగా కాలేజీ గ్రౌండ్ వద్దకు చేరుకున్నారు. వివిధ ఆటల పోటీల్లో విజేతలకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక ఇన్సాన్ గ్యాస్ ఏజెన్సీస్‌కి చెందిన గద్దె అనసూర్యవతి, ప్రముఖ ఎన్నారై జంపాల పద్మ, మంగళగిరి రాయల్ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత నన్నపనేని నాగేశ్వరావు, దోస్త్ సభ్యులు జంపాల శివకృష్ణ, ఎర్రమాసు మృత్యుంజయరావు పాల్గొన్నారు.



ఎస్టీల్లో కొందరికే రిజర్వేషన్లు

ప్రజాశక్తి-తాడేపల్లి

భారత రాజ్యాంగం ప్రకారం చట్టం పరిధిలో అందరూ సమానమేనని హైకోర్టు న్యాయవాది, ఆదివాసీల మేధావుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అనుముల వంశీకృష్ణ అన్నారు. తాడేపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గిరిజనుల్లో కొందరికి మాత్రమే ఎస్‌టి రిజర్వేషన్ అమలు చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో మైదాన ప్రాంత గిరిజనులు అరకు పార్లమెంట్‌తో పాటు ఏడు ఎస్‌టి శాసన సభ నియోజకవర్గాల్లో మూడు సీట్లు మైదాన ప్రాంత గిరిజనులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాసన మండలిలో కూడా ఎస్‌టి రిజర్వేషన్ బట్టి నాలుగు సీట్లు ఇవ్వాలని కోరారు. సమావేశంలో వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరావు, రాష్ట్ర కార్యదర్శులు బండి వెంకటేశ్వర్లు, ఎం.శివప్రసాద్, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా భోగి వేడుకలు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

సేవా శక్తి యువత మరియు ఆర్యవైశ్య యువజన సంఘాల ఆధ్వర్యంలో పెదనందిపాడులో శివాలయం వీధిలో, గాంధీ బొమ్మ సెంటర్లో యువత భోగి మంటలు వేశారు. ఆనందంగా డ్యాన్సులు వేస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

భోగి మంటల్లో జీవో కాపీలు దహనం

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

టిడిపి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పెదకాకాని సెంటర్లో ప్రభుత్వం తెచ్చిన ప్రజా వ్యతిరేక జీవో కాపీలను భోగిమంటల్లో దహనం చేశారు.

ఇజ్రాయిల్ సాగిస్తున్న జాతి హననానికి ముగింపు పలకాలి



ప్రజాశక్తి - గుంటూరు

పాలసీనా ప్రజలు తమ మాతృభూమి విముక్తి కోసం చేస్తున్న న్యాయమైన పోరాటంపై ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ, ఏకపక్ష యుద్ధాన్ని ఆపాలని, అక్కడ తక్షణమే శాంతి నెలకొల్పాలని దళిత, బహుజన, ముస్లిం మైనారిటీ, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ మూడ్రోపులుగా పాలసీన ప్రజలపై, పసి పిల్లలపై ఇజ్రాయిల్ సైన్యం సామ్రాజ్యవాది అమెరికా అండదండలతో కొనసాగిస్తున్న మరణ హోమం వల్ల గాజా ప్రాంతం పూర్తిగా నేలమట్టమైందని, వేలదిమంది మృత్యువాత పడ్డారని, అనేకమంది క్షతగాత్రులయ్యారని, లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా, బ్రిటన్ తదితర దేశాల అండతో ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు జాత్యహంకార పోకడలతో ఐక్యరాజ్యసమితి నిబంధనల చట్టాలను లెక్కచేయకుండా చేస్తున్న ఏకపక్ష దాడులకు ఇప్పటివరకు 28,314 మంది అసువులు బాసారని తెలిపారు. తక్షణం ఐక్యరాజ్య సమితిలోని దేశాలు కలుగజేసుకుని ఇజ్రాయిల్ దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య నగర కార్యదర్శి ఎన్.పోతురాజు, కెఎన్‌పిఎస్ నాయకులు కె.కృష్ణ, కె.నాగేశ్వరరావు, రాజశేఖర్, ఎన్.బ్రహ్మయ్య, షేక్ ఖాజావలి, కోటేశ్వరరావు, కె.దేవా, డి.సుధాకర్, ఎన్.నీలాంబరం, ఎం.జోసెఫ్, ఎం.జాన్‌బాబు పాల్గొన్నారు.

ఉచిత వాటర్ ప్లాంట్ ప్రారంభం



ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని సుందరయ్యనగర్ మహానాడు 18వ రోడ్డులో రూ.3 లక్షలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను తాడేపల్లి టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసయాదవ్ ఆదివారం ప్రారంభించారు. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో నారా లోకేష్ మినరల్ ప్లాంట్‌కు ఆర్థిక సాయం అందించారని చెప్పారు. ఈ ప్రాంతంలోని ప్రజలు ఉచితంగా తాగునీరు తీసుకెళ్లవచ్చని చెప్పారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, జానకీదేవి, శ్రీనివాసరావు, సుబ్బారావు, కె.నిర్మల, వేణుగోపాలరెడ్డి, చిన్నపోతుల సుబ్బారావు, గోపి, బి.శ్రీనివాసరెడ్డి, నాగరాజు, ఎస్.కిరణ్ పాల్గొన్నారు.

18న బీసీ సంకల్ప బహిరంగ సభ

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 18వ తేదీన మంగళగిరిలో జరిగే బీసీ సంకల్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ కోరారు. ఈ మేరకు మంగళగిరిలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నియోజకవర్గ అధ్యక్షులు ఉడతా శ్రీనివాస్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు మండ్రు సత్యనారాయణ ఆధ్వర్యంలో బీసీ సంకల్ప భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారని చెప్పారు. సమావేశంలో ఎ.శివాజీ యాదవ్, ఎం.సత్యనారాయణ, కె.ధనుంజయ్, ఎం.నాగదుర్గ, ఎం.వెంకటేశ్వరరావు, జి.జయలక్ష్మి పాల్గొన్నారు.

50 మందికి కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలోని రామనాథం చినకోటయ్య శివపార్వతమ్మ వృద్ధుల సేవాశ్రమంలో ఆదివారం ఆశ్రమ అధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 104వ నేత్ర పరీక్ష శిబిరం జరిగింది. 50 మందికి ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ చేశారు. డి.సాంబశివరావు, ఆర్.బాలకృష్ణ, డాక్టర్ ఆర్.నాగభార్గవి పాల్గొన్నారు.

జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

కోడిపందేలు, ఇతర జూదాలు నిర్వహించినా, అసాంఘిక చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వినోద్‌బాబు హెచ్చరించారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సంక్రాంతి నేపథ్యంలో జూద క్రీడలకు వీల్లేకుండా ప్రత్యేక నిఘా ఉంచామని, ఎవరైనా పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. స్టేషన్‌కు నియమితులైన సిఐ, ఇద్దరు ఎస్ఐలు

నిర్మాణాలకు ఫిర్యాదులతో ఆటంకాలు

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక ఇందిరా నగర్‌లో యాదవులు కమ్యూనిటీ హాల్, కృష్ణ మందిరం నిర్మాణానికి ఎంటిఎంసి అనుమతితోపాటు స్థలం కేటాయించినట్లు యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్ర శ్రీనివాసరావు యాదవ్, జస్టిస్ సోషల్ ఫారం అధ్యక్షులు యార్రకుల తులసీరామ్ యాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు. నిర్మాణాలకు ఇప్పటికే ఇప్పటికే శంకుస్థాపన పూర్తయినా బీసీల్లోని మరో సామాజిక తరగతికి చెందిన మునగపాటి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ఫిర్యాదులతో అడ్డుపడుతున్నారని విమర్శించారు. అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేకుంటే అన్ని నియోజకవర్గాల్లో ఆందోళనలు చేపడతామని అన్నారు. సమావేశంలో నాయకులు టి.శివరాం ప్రసాద్ యాదవ్, డి.కృష్ణయాదవ్, టి.సుబ్బారావు యాదవ్, టి.సురేష్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

ప్రజాశక్తి 2024 కేలండర్‌ను వైసిపి మండల కన్వీనర్, ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ ఖాసిం పీరా ఆదివారం పెదనందిపాడులో పలువురు వైసిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఎబి పాలెం సొసైటీ చైర్మన్ కూరేటి భూషయ్య, కో ఆప్షన్ నెంబర్ మస్తాన్‌వలి, సేవాశక్తి యూత్ అధ్యక్షులు కె.గోపి, సర్పంచులు డి.పద్మారావు, ఎం.శ్రీనివాసరావు, డి.రాంబాబు, వైసిపి నాయకులు డి.రమేష్, ఎ.వెంకటేశ్వర్లు, జి.సుబ్బారావు, జి.గణేష్, మల్లికార్జునరావు, ఎం.రవికుమార్, సిహెచ్.యశోదరావు పాల్గొన్నారు.


కేలండర్ ఆవిష్కరిస్తున్న ఖాసిం పీరా తదితరులు

జీతాల పెంపు జీవోను సత్వరమే జారీ చేయాలి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్


మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎమ్‌టిఎంసి పరిధిలోని విలీన గ్రామాల్లో పనిచేసే మున్సిపల్ పారిశుధ్య కార్మికులను ఆప్కాస్‌లో చేర్చి, ప్రభుత్వం ప్రకటించిన విధంగా జీవో విడుదల చేసి, వేతనం ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద ఉన్న ప్రజా సంఘాల కార్యాలయంలో మంగళగిరి - తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాల పారిశుధ్య కార్మికుల విస్తృత సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశానికి సంఘం అధ్యక్షులు చొక్కా మరియదాసు అధ్యక్షత వహించగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 17 రోజుల మున్సిపల్ కార్మికుల సమ్మె ఫలితంగా, రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి మున్సిపల్ కార్మికులకు రూ.21 వేలు ఇచ్చేందుకు జీవో చేస్తమని ప్రకటించిందని అన్నారు. తక్షణమే ఆ జీవోను అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుంటే, భవిష్యత్తులో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. సమావేశంలో రైతు సంఘం, సిఐటియు నాయకులు జె.శివశంకరరావు, ఎస్ఎస్ చెంగయ్య, వి.దుర్గారావు, బి.వెంకటేశ్వరరావు, పి.కృష్ణ, డి.వెంకటరెడ్డి, డి.రాజేంద్రబాబు, వి.డేవిడ్, కార్మికులు కృష్ణతులసి, కోటేశ్వరి, నాగేశ్వరరావు, శ్రీను, రాంబాబు, మరియదాసు పాల్గొన్నారు.


గెలుపొందిన జిఎంసి11 జట్టు

ముగిసిన జిఎంసి క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ ఉద్యోగులకు స్థానిక బి.ఆర్ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. జిఎంసి11-ప్లానింగ్ సెక్రటరీ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. మొదటి బ్యాటింగ్ చేసిన ప్లానింగ్ సెక్రటరీస్ జట్టు 9.3 ఓవర్లలో 35 పరుగులకు ఆలౌట్ అయ్యింది. శ్రీకాంత్ 3 ఓవర్లు వేసి 4 వికెట్లు, సతీస్ 3 ఓవర్లు వేసి 3 వికెట్లు తీశాడు. తర్వాత బ్యాటింగ్ చేసిన జిఎంసి11 జట్టు 1.5 ఓవర్లలో 36 పరుగులు చేసి 10 వికెట్ల తేడాతో గెలుపొందింది. రసూల్ మెరుపు వేగంతో 6 బంతులలో 22 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.